GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

# టి-మీడియా

T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : గురువారం- జనవరి 15-2026 పేజీలు : 3



## గంగిరెద్దులకు పూజలు

-హరిదాసులకు భిక్ష ప్రదానాలు

- ఆనందోత్సాహాలతో భోగి వేడుకలు

**టి మీడియా, జనవరి 14, హైదరాబాద్ బ్యూరో** : సరికొత్త ఆశలతో రాష్ట్రవాసులు ఉత్తరాయణానికి స్వాగతం పలికారు. భోగి మంటల కాంతుల నడుమ సంక్రాంతి సంబరాలకు నాంది పలికారు. సకల భోగభాగ్యాలను ప్రసాదించే భోగి పర్వదిన వేడుకలు ఊరువాడా ఘనంగా జరుగుతున్నాయి. తెల్లవారుజామునే చిన్నాపెద్దా భోగిమంటల చుట్టూ చేరి అంతా

మిగతా 2లో

# హైకమాండ్ మనసులో ఏముంది..?

## -రాహుల్‌తో డీకే, సిద్ధరామయ్య భేటీ
## - హైకమాండ్ నిర్ణయంపై ఉత్కంఠ



**టీ మీడియా జనవరి 14,మైసూరు :** రాహుల్ గాంధీ తాజా పర్యటనతో 'సీఎం మార్పు' అంశం కర్ణాటకలో మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. దీనిపై ఒక్కో వైపు నుంచి ఒక్కో రకం సమాచారం బయటికొస్తోంది. షరా మామూలుగానే సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ లేదు లేదు, కాదు కాదు అని మంగళవారం బదులిచ్చారు. కానీ దీనిపై చర్చించేందుకు సంక్రాంతి తర్వాత దిల్లీకి రావాలని సిద్ధరామయ్య, డీకేలకు రాహుల్ సూచించారని కాంగ్రెస్ వర్గాలు చెప్పాయి. ఈనేపథ్యంలో బుధవారం కర్ణాటక డిప్యూటీ సీఎం స్వరం మార్చారు. జనవరి 16న దిల్లీకి వెళ్తున్నానని ప్రకటించారు. సీఎం సిద్ధరామయ్య స్పందిస్తూ, దీనిపై మాట్లాడే అధికారం తనకు, డీకేకు మాత్రమే ఉందన్నారు. ఇంతకీ–? కాంగ్రెస్ హైకమాండ్ మనసులో ఏముంది? సిద్ధరామయ్య, డీకే వ్యాఖ్యలు ఇస్తున్న సంకేతాలు ఏమిటి? ఈ కథనంలో చూద్దాం.

**క్లారిటీ కోరిన సీఎం, డిప్యూటీ సీఎం..?**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు ప్రత్యేక విమానంలో కర్ణాటకలోని మైసూరులో ఉన్న మండకల్లి విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ స్వాగతం పలికారు. కొన్ని నిమిషాల పాటే ఆ ఎయిర్‌పోర్టులో రాహుల్ ఉన్నారు. ఈ అతి స్వల్ప వ్యవధిలోనే రాహుల్ ఎదుట సీఎం మార్పు అంశాన్ని సిద్ధరామయ్య, డీకే ప్రస్తావించారనే టాక్ వినిపిస్తోంది. దీనిపై ఊహాగానాలకు ముగింపు పలికేలా క్లారిటీని ఇవ్వమని వారు కోరారనే ప్రచారం జరుగుతోంది. రాష్ట్ర మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణపైనా దిశానిర్దేశం చేయమని రాహుల్‌ను సీఎం కోరినట్లు సమాచారం. ఈ అంశాలపై చర్చించడానికి సంక్రాంతి తర్వాత దిల్లీకి రావాలని సీఎం, డిప్యూటీ సీఎంలకు రాహుల్ సూచించారని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. ఇందుకోసం నిర్దిష్ట తేదీని రాహుల్ చెప్పలేదని పేర్కొన్నాయి. ఈ స్వల్ప మంతనాలు ముగిసిన వెంటనే ప్రత్యేక హెలికాప్టర్‌లో తమిళనాడులోని గుడలూర్‌కు రాహుల్ గాంధీ వెళ్లారు.



**రాహుల్‌ను రెండోసారి కలిసిన డీకే**

దిల్లీకి తిరిగి వెళ్లేందుకు మంగళవారం సాయంత్రంకల్లా గుడలూర్ నుంచి మండకల్లి విమానాశ్రయానికి హెలికాప్టర్‌లో రాహుల్ చేరుకున్నారు. ఈసందర్భంగా ఆయనతో డిప్యూటీ సీఎం డీకే కాసేపు సంభాషించారు. విమానాశ్రయంలో రాహుల్, డీకే మాట్లాడుకున్న ఫొటోలు కర్ణాటక అధికార పక్షంలో సంచలనం సృష్టించాయి. ఇంతకీ వారు ఏం చర్చించారు ? డీకే ఏం అడిగారు? రాహుల్ ఏం చెప్పారు? అనే దానిపై ఉత్కంఠ నెలకొంది. ఈ భేటీ తర్వాత ప్రత్యేక విమానంలో దిల్లీకి రాహుల్ వెళ్లిపోయారు.

**జనవరి 16న దిల్లీకి వెళ్తాను : డిప్యూటీ సీఎం డీకే**

ఈ పరిణామంపై ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ బుధవారం కీలక వ్యాఖ్యలు చేశారు. జనవరి 16న తాను దిల్లీకి వెళ్తున్నట్లు వెల్లడించారు. తాను కర్ణాటక రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడి హోదాలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో జరిపిన సమావేశాలు, చర్చల వివరాలను బయటికి చెప్పలేనని ఆయన స్పష్టం చేశారు. ఈ మీటింగ్‌లన్నీ కాంగ్రెస్ పార్టీ ప్రొటోకాల్ ప్రకారం జరుగుతాయన్నారు. సీఎం మార్పు అంశంపై రాహుల్, తాను అస్సలు డిస్కస్ చేయలేదన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరును మార్చడం, కర్ణాటక రాష్ట్ర అభివృద్ధి, స్థానిక రాజకీయ పరిస్థితులు, రాష్ట్రంలో బీజేపీ రాజకీయాలపై చర్చించామని డీకే తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు పనితీరు బాగానే ఉందని, అలాగే పనిని కొనసాగించమని రాహుల్ సూచించారన్నారు.

**మేమిద్దరమే మాట్లాడాలి : సీఎం సిద్ధరామయ్య**

డీకే తాజా వ్యాఖ్యలపై సీఎం సిద్ధరామయ్య బుధవారం స్పందించారు. సీఎం మార్పు అంశంపై మాట్లాడే అధికారం తనకు లేదా ఉప ముఖ్యమంత్రి డీకేకు మాత్రమే ఉందన్నారు. దీనిపై ఎమ్మెల్యేల కంటే మీడియానే ఎక్కువగా చర్చిస్తోందని ఆయన మండిపడ్డారు. దీనిపై కొంతమంది అధికార కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఇటీవలే చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, పరిస్థితి గురించి వారికి పూర్తిగా అవగాహన లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో అధికార పంపిణీపై విభేదాలు లేవని, ఈ ఊహాగానాలన్నీ మీడియా సృష్టేనని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. మంగళవారం రోజు రాహుల్ గాంధీతో ఎటువంటి రాజకీయ చర్చలు జరపలేదన్నారు. తద్వారా కాంగ్రెస్ హైకమాండ్ ఆదేశాలే తనకు శిరోధార్యం అనే సంకేతాన్ని సిద్ధరామయ్య ఇచ్చారు.

**సంక్రాంతి తర్వాతే దిల్లీకి డీకే, సిద్ధు**

దిల్లీకి రావాలని కర్ణాటక సీఎం, డిప్యూటీ సీఎంలకు రాహుల్ గాంధీ సూచించారని కాంగ్రెస్ ఎమ్మెల్యే అశోక్ పట్టన్ బుధవారం బెంగళూరులో వెల్లడించారు. అయితే ఏ తేదీన వారిద్దరితో కాంగ్రెస్ పెద్దలు భేటీ అవుతారు అనేది నిర్దిష్టంగా తెలియదన్నారు.

మిగతా 3లో

# ఇరాన్ వీడండి



## భారత పౌరులకు హెచ్చరిక.

**టీ మీడియా జనవరి 14,ఢిల్లీ బ్యూరో :**ఇరాన్‌లో కొనసాగుతున్న రాజకీయ అస్థిరత, హింసాత్మక నిరసనలు మరియు భద్రతా పరిస్థితుల దృష్ట్యా, భారత ప్రభుత్వం తన పౌరులకు ఒక హెచ్చరిక జారీ చేసింది. ఇరాన్‌లోని అన్ని భారతీయ పౌరులు -- విద్యార్థులు, యాత్రికులు, వ్యాపారవేత్తలు లేదా పర్యాటకులు -- అందుబాటులో ఉన్న మార్గాలను ఉపయోగించి వీలైనంత త్వరగా దేశం విడిచి వెళ్లాలని టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం కోరింది. జనవరి 5, 2025న భారత ప్రభుత్వం జారీ చేసిన సలహాకు ఈ సలహా పొడిగింపు అని రాయబార కార్యాలయం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది.. ఇరాన్‌లో నిరంతరం మారుతున్న పరిస్థితుల దృష్ట్యా , వాణిజ్య విమానాలు సహా

మిగతా 3లో

# చట్టం తనపని తాను చేసుకుపోతుంది



## -కించపరిచేలా రాసేందుకు ఏం ఆధారం ఉంది..?
## -హైదరాబాద్ సీపీ సజ్జనార్


**టి మీడియా, జనవరి 14, హైదరాబాద్ బ్యూరో:** ఒక మహిళా ఐఏఎస్ అధికారిణిపై వ్యక్తిగత విమర్శలు చేసిన వ్యవహారంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు హైదరాబాద్ సీపీ సజ్జనార్ మీడియాకు వెల్లడించారు. ఈ కేసులో ఓ మీడియా సంస్థ ప్రతినిధుల అరెస్టుపై సజ్జనార్ తాజాగా స్పందించారు. మీడియా ప్రతినిధులు అప్పటికప్పుడు ఫ్లైట్ టికెట్లు బుక్ చేసుకుని బ్యాంకాక్ పారిపోయేందుకు ప్రయత్నిస్తేనే అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. మరో రిపోర్టర్ విచారణకు వస్తానని చెప్పి సెల్ ఫోన్ స్విచ్ఛాఫ్ చేసుకున్నారని అందుకే వారిని అరెస్ట్ చేసి విచారణ చేస్తున్నామని చెప్పారు. మీడియా ప్రతినిధులు సిట్? విచారణకు సహకరించాలని, పిలిస్తే ఎవరైనా విచారణకు రావాలని, విచారణను ఎదుర్కోకుండా ఎందుకు పారిపోతున్నారని ప్రశ్నించారు.

**విమర్శలు సహేతుకంగా ఉండాలి**

ఈ కేసులో త్వరలోనే అన్ని వివరాలు వెల్లడిస్తామని, అంతా చట్ట ప్రకారమే చేస్తామని సజ్జనార్ వెల్లడించారు. చట్టం తనపని తాను చేసుకుపోతుందని, ప్రజా జీవితంలో విమర్శలు సహజమని, విమర్శలు కూడా సహేతుకంగా ఉండాలన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా మహిళా అధికారిణిపై వ్యక్తిగత విమర్శలు చేయడం క్రూరత్వమే అవుతుందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తున్నారని, అలాంటి వారిపై అసత్య కథనాలు ప్రసారమైతే వాళ్లు సమాజంలో ఎలా పనిచేయగలుగుతారని అన్నారు. మహిళా అధికారులను కించపరుస్తూ వార్తలు ఎలా రాస్తారని మండిపడ్డారు. అందరూ ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. సీఎంపై అవమానకర వార్తలు వేయడంతో మరో కేసు

మిగతా 2లో

# మకరజ్యోతి దర్శనం



## అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన శబరి గిరులు

**టీ మీడియా,జనవరి13, శబరిమల:** ప్రముఖ పుణ్యక్షేత్రం శబరిమలలో మకరజ్యోతి రూపంలో అయ్యప్ప స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. తిరువాభరణ ఘట్టం పూర్తయ్యాక పొన్నాంబలమేడు పర్వత శిఖరాల్లో మకరజ్యోతి దర్శనమిచ్చింది. జ్యోతిని దర్శించుకునేందుకు లక్షలాది మంది అయ్యప్ప భక్తులు తరలివచ్చారు. స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణతో శబరిగిరులు మార్మోగాయి.కాంతమాల కొండలపై దేవతలు, రుషులు కలిసి భగవంతునికి హారతి ఇస్తారని అయ్యప్ప భక్తుల ప్రగాఢ విశ్వాసం. అంతకుముందు పందాళం నుంచి తీసుకువచ్చిన తిరువాభరణాలను ప్రధాన అర్చకులు స్వామివారికి అలంకరించారు. అనంతరం మూలమూర్తికి హారతి ఇచ్చారు. ఆ వెంటనే క్షణాల్లో చీకట్లను తొలగిస్తూ పొన్నాంబలంమేడు పర్వత శిఖరాల్లో మకరజ్యోతి దర్శనమిచ్చింది. అది చూసి మనసు నిండుగా భక్తిభావంతో తన్మయం చెందిన భక్తులు స్వామియే శరణం అయ్యప్ప అంటూ శరణమిల్లారు. జ్యోతి దర్శనం నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.మకరజ్యోతి దర్శనం కోసం సన్నిధానం, పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి. వర్చువల్ క్యూ ద్వారా 35 వేల మంది యాత్రికులకు ప్రత్యేక అనుమతి ఇచ్చారు. పందాళం, కొప్రాకలం వంటి ప్రాంతాల్లో భారీ రద్దీ నెలకొంది. సన్నిధానం మరియు చుట్టుపక్కల ప్రాంతాల్లో వేలాది మంది భక్తులు రోజులు తరబడి టెంట్లు వేసుకుని నిరీక్షించారు. వారిలో ఎక్కువ మంది కేరళ వెలుపల నుంచి వచ్చిన భక్తులే.

**41 రోజుల దీక్ష విరమణ**

అయ్యప్ప భక్తులు ఏటా 41 రోజులు దీక్ష చేసి శబరిమలకు వెళ్తారు. మకరజ్యోతిని దర్శించుకున్న తర్వాత అయ్యప్ప మాల వేసుకున్న స్వాములు దీక్షను విరమిస్తారు. తన భక్తులను ఆశీర్వదించడానికి సాక్షాత్తు ఆ అయ్యప్ప స్వామే స్వయంగా మకర జ్యోతిగా దర్శనమిస్తాడని నమ్మకం. ఈ జ్యోతి దర్శనం చేసిన వారికి జన్మరాహిత్యం కలిగి, నేరుగా భగవంతుడిని చేరుకుంటారని భక్తులు విశ్వసిస్తారు. పురాణాల ప్రకారం శబరిమల ఆలయాన్ని పరశురాముడు స్థాపించాడని నమ్ముతూ ఉంటారు. ఇక రామాయణంలో కూడా శబరిమల ప్రస్తావన ఉండటం గమనార్హం. రాముడు పంబా నదీ తీరంలోని శబరి ఆశ్రమానికి వెళ్లినట్లు చెబుతారు.

**భద్రతా ఏర్పాట్లు, కట్టుదిట్టమైన నియంత్రణ**

సోమవారం వరకు 51 లక్షల మందికి పైగా భక్తులు

మిగతా 2లో









# కొత్త సర్పంచులు ట్రైనింగ్‌కు రండి

## - పంచాయతీరాజ్ చట్టంపై శిక్షణకు ఏర్పాట్లు




**టి మీడియా, జనవరి 14, హైదరాబాద్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల్లో నూతనంగా ఎన్నికైన పాలకవర్గాలకు పల్లె పాలనతో పాటు పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా ఈ నెల 19 నుంచి సర్పంచులకు శిక్షణ ఇచ్చేందుకు పంచాయతీ అధికారులు ఏర్పాట్లను చేస్తున్నారు. జిల్లా కేంద్రంలో సర్పంచులకు ఈ నెల 19 నుంచి రెసిడెన్షియల్ పద్ధతిలో 5 రోజుల పాటు గ్రామాల పరిపాలనపై శిక్షణ ఇవ్వనున్నారు. అందరికీ ఒకేసారి కాకుండా వంద మందికి ఒక బ్యాచ్ చొప్పున విభజించి ఐదు విడతలుగా అవగాహన తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 12,702 మంది సర్పంచిలతో పాటు ఉపసర్పంచిలు వార్డు మెంబర్లు ఈ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఇందుకోసం కరదీపికలను సిద్ధం చేశారు.

**తర్వాత ఉపసర్పంచులు, వార్డు సభ్యులకు**

ఒక్కో బ్యాచ్‌లో 50 మందికి ఒకటి చొప్పున రెండు తరగతులుగా ట్రైనింగ్ ఇచ్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎంపీడీవోలు, డీఎల్‌పీవోలు, ఎంపీవోలతో పాటు రిటైర్డ్? ఎంపీడీవోలను రిసోర్సు పర్సన్లుగా ఎంపిక చేశారు. వారికి హైదరాబాద్‌లోని గ్రామీణాభివృద్ధి సంస్థ(ఐఆర్‌డీ)లో ఈ నెల 5 నుంచి 10 వరకు శిక్షణకు సంబంధించిన వివరాలపై తర్ఫీదునిచ్చారు. దానికి హాజరైన వారంతా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే సర్పంచుల శిక్షణ కార్యక్రమంలో భాగస్వాములవుతారు. సర్పంచుల శిక్షణ పూర్తయిన తర్వాత ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు డివిజన్, మండల కేంద్రాల్లో ట్రైనింగ్ ఇవ్వనున్నారు.

మిగతా 2లో

# భూభారతి కుంభకోణంలో తహసీల్దార్లు



-2014 నుంచి అక్రమాలు

-స్వాహా సొమ్ము వసూలు దిశగా ర చర్యలు

**టి మీడియా, జనవరి 14, హైదరాబాద్ బ్యూరో :** వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీల కుంభకోణంపై విచారణ కొనసాగుతోంది. మరోవైపు సీసీఎల్?ఏ కార్యదర్శి మకరంద్ నేతృత్వంలో నిపుణులతో ఏర్పాటైన ఉన్నతస్థాయి కమిటీ అక్రమాలకు బాధ్యుల్ని గుర్తించే పనిలో నిమగ్నమైంది. గేట్‌వేను హ్యాక్ చేసి స్వాహా చేసిన ప్రభుత్వ సొమ్మును వసూలు చేసే దిశగా చర్యలు మొదలయ్యాయి. సాఫ్ట్‌వేర్ బలహీనంగా ఉండటం, తహసీల్దార్లు ఉదాసీనంగా వ్యవహించడం వల్లే తక్కువ మొత్తం చెల్లించినా రిజిస్ట్రేషన్ లావాదేవీలు తిరస్కరణకు గురికాలేదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**లావాదేవీలకు రూ.80 కోట్ల వ్యత్యాసం**

రాష్ట్రంలో 2020 నుంచి ఇప్పటివరకు వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లు 52 లక్షలు జరిగాయి. ఇందులో యాదాద్రి భువనగిరి, జనగామ, రంగారెడ్డి జిల్లాల పరిధిలో 4,800 రిజస్ట్రేషన్లకు చెందిన ఫీజు చెల్లింపుల్లో అవకతవకలు జరిగినట్లు ప్రాథమికంగా గుర్తించారు. బాధ్యులపై ఇప్పటికే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీ భూభారతి పోర్టల్‌లో వెలుగులోకి వచ్చిన అక్రమాలపై దృష్టి పెట్టింది. 4,800 రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల లావాదేవీలకు సంబంధించి రూ.80 కోట్ల వ్యత్యాసం వచ్చినట్లు రెవెన్యూ అధికారులు గుర్తించారు. డాక్యుమెంట్ల పరిశీలన ద్వారా రూ.30 కోట్ల మేర ఖజానాకు చేరిందని, మిగిలిన రూ.50 కోట్లు ఏమయ్యాయని ఆరా తీస్తున్నారు.

**గేట్ వే వద్ద హ్యాక్ చేసి**

రిజిస్ట్రేషన్ ఛార్జీ డబ్బులు ప్రభుత్వ ఖజానాకు జమ కాకుండా గేట్ వే వద్ద హ్యాక్ చేసి స్వాహా చేశారు. 2014 నుంచి అక్రమాలు జరిగాయని రెవెన్యూ వర్గాలు చెబుతున్నాయి. చలానాల చెల్లింపులో అక్రమాలు యాదాద్రి భువనగిరి, జనగామ, రంగారెడ్డి జిల్లాలకే పరిమితమయ్యాయా? లేదా రాష్ట్రంలో ఇంకా ఎక్కడైనా జరిగాయా? అనే కోణంలో ఆరా తీస్తున్నారు. స్వాహా అయిన సొమ్ము చెల్లించాలంటూ రైతులకు నోటీసులు ఇచ్చే ప్రక్రియను రెవెన్యూ అధికారులు ముమ్మరం చేశారు.

**సాఫ్ట్‌వేర్ బలహీనతలపై దృష్టి**

స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖ నిర్ణయించిన ప్రకారం భూమి మార్కెట్ విలువ ఆన్‌లైన్‌లో ముందుగానే నిర్ధారించి ఉంటుంది. సర్వే నంబరును ఆన్‌లైన్‌లో నమోదు చేయగానే ఎంత చెల్లించాలనేది కంప్యూటర్ తెరపైన కనిపిస్తుంది. చెల్లింపుల్లో ఏ ఒక్క రూపాయి తక్కువైనా ఆ రిజిస్ట్రేషన్ ఆటోమేటిక్‌గా తిరస్కారానికి గురవుతుంది. కానీ 4,800 లావాదేవీల్లో 1 శాతం రుసుం మాత్రమే చెల్లించినా ఎక్కడా రిజిస్ట్రేషన్ రిజెక్ట్ అవలేదు. ధరణి, భూ భారతి పోర్టల్‌లో ఉన్న బలహీన సాంకేతికతే అక్రమ లావాదేవీలకు ఆస్కారం కల్పించిందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ధరణిని ప్రైవేటు సంస్థ నిర్వహించగా ఇప్పుడు భూభారతి ఎన్?ఐసీ చేతిలో ఉంది. సాఫ్ట్‌వేర్ బలహీనతలపై రెవెన్యూ శాఖ దృష్టి సారించింది.

**తహసీల్దార్ల పాత్రపైనా అనుమానాలు**

సాగు భూముల రిజిస్ట్రేషన్లకు అత్తెసరు ఛార్జీలు చెల్లించినా, వాటిని ఆమోదించి డీడ్స్‌పై సంతకాలు చేసిన తహసీల్దార్ల పాత్రపైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రిజిస్ట్రేషన్ ఛార్జీలను ప్రభుత్వ నిబంధనల మేరకే చెల్లించారా అనేది తప్పనిసరిగా పరిశీలించాలి. ఈ విషయంలో ధరణి ఆపరేటర్ ముఖ్య సహాయకుడిగా పని చేయాలి. కీలక బాధ్యతల విషయంలో తహసీల్దార్లు, ఆపరేటర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని రెవెన్యూ శాఖ తీవ్రంగా పరిగణిస్తోంది. ధరణి పోర్టల్ ప్రారంభం నుంచి ఎన్ని లావాదేవీల్లో ఇలాంటి పొరపాట్లు జరిగి ఉంటాయనే దానిపై ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

**పోలీసుల అదుపులో ఇంటర్నెట్? నిర్వాహకులు**

భూ రిజిస్ట్రేషన్ల వ్యవహారంలో జనగామ జిల్లా కొడకండ్లలో ఓ ఇంటర్నెట్ కేంద్రం నిర్వాహకుడిని పోలీసులు అదుపులోనికి తీసుకుని ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. జనగామ జిల్లాలో అధికంగా లావాదేవీలు జరిగిన ఆన్?లైన్? సెంటర్ల వివరాలను కలెక్టర్?? లాగిన్?లో పరిశీలిస్తున్నట్లు తెలిసింది.

# టోల్‌ప్లాజాల వద్ద అనధికార 'వీఐపీ'లు

## -వాహనాలకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ స్టిక్కర్లు -

**టి మీడియా, జనవరి 14, హైదరాబాద్ బ్యూరో :** పండగ వేళ చాలా మంది సొంత వాహనాల్లో ప్రయాణిస్తుంటారు. అయితే ఇలాంటి సందర్భాల్లో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తారని, చెక్?పోస్టులు ఉంటాయని చాలా మంది భయపడుతూ ఉంటారు. తనిఖీల నుంచి తప్పించుకునేందుకు ప్రధాన మార్గాల్లో కాకుండా వీధుల్లో వాహనాన్ని నడుపుతారు. అయితే కొంతమంది మాత్రం వీటికి భయపడకుండా రోడ్లపై యథేచ్ఛగా తిరుగుతుంటారు. వాహనాలకు ఎమ్మెల్యేలు, ఎంపీలకు సంబంధించినవిగా స్టిక్కర్లు అతికించి, యథేచ్ఛగా తిరిగేస్తున్నారు. టోల్? ప్లాజాల వద్ద రుసుము చెల్లించడానికి నిరాకరిస్తున్నారు. అయితే ఇలా అక్రమాలకు పాల్పడే వారిపై అధికారులు దృష్టి సారించారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరిస్తున్నారు. వివరాల్లోకి వెళితే,

**టోల్ రుసుములను ఎగ్గొట్టేందుకు**

సంక్రాంతి వేళ టోల్?ప్లాజాల వద్ద నిబంధనలను అనధికార 'వీఐపీ'లు యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారు. ఫలానా ప్రజా ప్రతినిధులకు చెందిన వాహనమని, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల పేరిట స్టిక్కర్లు వేసుకుని ఈ కార్లు వారివే అని బుకాయిస్తున్నారు. టోల్? రుసుములు చెల్లించాలని చెబితే ససేమిరా ఒప్పుకోవడం లేదు.ఇలాంటి వారి కారణంగా ట్రాఫిక్ మరింత రద్దీగా మారిపోతోంది. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో సిబ్బంది వారిని రుసుము వసూలు చేయకుండానే వదిలివేస్తున్నారు. ఇదే అదనుగా కొందరు ప్రభుత్వం కల్పించే ఉచిత టోల్?గేట్? అనుమతులు కూడా దుర్వినియోగం చేస్తున్నారు అనే ఆరోపణలు వస్తున్నాయి. టోల్?ప్లాజాల వద్ద పోలీస్?, అంబులెన్స్ సైరన్?లను వినియోగిస్తుండటంతో తరచూ వాగ్వాదాలు జరుగుతున్నాయి.

**అమలులోనికి రాని నిబంధన**

ప్రతి శాసనమండలి సభ్యుడికి గతంలో ఐదు స్టిక్కర్లు అందజేస్తే వాటిని మూడింటికి తగ్గించాలనే నిబంధన ఉన్నా అది అమలు కావడం లేదు. గతంలోనూ శాసనసభ్యుల స్టిక్కర్లు ఉన్న వాహనాలు అనధికార, చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొంటున్నట్లు తరచూ ఫిర్యాదులు వచ్చినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. నేడు మరింత ట్రాఫిక్ రద్దీ పెరిగే అవకాశాలుండటంతో టోల్ రుసుములను ఎగ్గొట్టేందుకు అధికార దుర్వినియోగానికి పాల్పడే వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



**టోల్?ప్లాజాల నకిలీ ప్రజా ప్రతినిధుల కార్లలో**

హైదరాబాద్? నుంచి వచ్చే ప్రయాణికులు ముందుగా పంతంగి టోల్?గేట్ దాటి అక్కడి నుంచి నార్కట్?పల్లి, మిర్యాలగూడ మీదుగా అద్దంకి, ఒంగోలు, ప్రకాశం, నెల్లూరు వైపు మొత్తం 10 టోల్?బూత్?ల మీదుగా రాకపోకలు సాగిస్తున్నారు. వాహనాలు బారులు తీరిన వేళ పైరవీల గోల ప్రయాణికులకు చికాకు పెట్టిస్తున్నారు. టోల్?ప్లాజాల వద్ద వీఐపీ, నకిలీ ప్రజా ప్రతినిధుల కార్ల పై వీరి గోల మాత్రం తగ్గడం లేదని నిర్వాహకులు చెబుతున్నారు.

**కేసులు నమోదు చేస్తున్నాం**

ప్రజా ప్రతినిధులకు సంబంధించిన టోల్?పాసులు దుర్వినియోగం చేసినా, అనధికారంగా హారన్?లు వినియోగించిన నిర్వాహకులు మాకు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని నల్గొండ అదనపు ఎస్పీ రమేశ్ అన్నారు. ఇప్పటికే పదుల సంఖ్యలో అనధికార వాహనాలు గుర్తించి కేసులు నమోదు చేశామని వెల్లడించారు.

**చర్యలు తీసుకోవాలి**

ఎవరు పడితే వారు తమ వాహనాల నంబరు ప్లేట్లపై పోలీసు కమిషనర్, ఎమ్మెల్యేలు అని స్టిక్కర్లు వేయిస్తున్నారు. ఆపై సైరన్లు వినియోగిస్తూ రోడ్ల పై ప్రయాణిస్తున్నారు. ఈ రకంగా నిబంధనలను అతిక్రమిస్తున్న వారిపై పోలీసు, ఆర్టీవో, ఆర్?అండ్?బీ, ట్రాఫిక్? శాఖల ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఇటీవల మండలి సమావేశాల్లో సంబంధిత మంత్రులతో శాసన మండలి ఛైర్మన్?? గుత్తా సుఖేందర్? రెడ్డి అన్నారు.

# 25 కోట్లతో దేవరకద్ర మున్సిపాలిటీ అభివృద్ధి

## -మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**టీ మీడియా, జనవరి 14, దేవరకద్ర:** మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం దేవరకద్ర మున్సిపాలిటీ లో 25 కోట్ల రూపాయల నిధులతో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శంకుస్థాపన చేశారు.10 కోట్ల రూపాయల నిధులతో ఆర్ఓబి క్రింద సి.సి. రోడ్లు మరియు పార్కింగ్ సుందరీకరణ ఫుట్ పాత్, ల్యాండ్ స్కేపింగ్ మరియు మెయిన్ రోడ్ అభివృద్ధి నిర్మాణ పనులకు,10 కోట్ల నిధులతో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు. 5 కోట్ల నిధులతో మున్సిపాలిటీలో వివిధ ప్రదేశాలలో స్ట్రోమ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన చేశారు. ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికిన దేవరకద్ర మున్సిపాలిటీ దేవరకద్ర మండల కాంగ్రెస్ నాయకులు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ అబద్దాలతో తెలంగాణను నాశనం చేసిందని, కెసిఆర్ చేసిన 7 లక్షల కోట్ల అప్పుకు 6000 కోట్ల వడ్డీ 7000 కోట్లు అసలు కడుతున్నామని, కురుమూర్తి స్వామి అభివృద్ధి కొరకు 110 కోట్లు నిధులు ఇచ్చామని పనులు కూడా నడుస్తున్నాయని, దేవరకద్రలో వంద పడకల ఆసుపత్రి పనులు ప్రారంభమయ్యాయని, మీ ఎమ్మెల్యే జిఎంఆర్ ఇంకా అభివృద్ధి చేయాలంటే రాబోయే ఎన్నికలలో ప్రతి దగ్గర కాంగ్రెస్ పార్టీ నాయకులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## హైకమాండ్ మనస్సులో ఏముంది

డేట్ ఫిక్స్ అయ్యాక సిద్ధరామయ్య, డీకే దిల్లీకి వెళ్తారన్నారు. సంక్రాంతి తర్వాతే ఈ డేట్ ఫిక్స్ అయ్యే అవకాశాలు ఉన్నాయని అశోక్ పట్టన్ పేర్కొన్నారు. మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణ కోసం కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆశగా ఎదురు చూస్తున్నారని, ఆశావహుల జాబితాలో తాను కూడా ఉన్నానని ఆయన తెలిపారు.

**కాంగ్రెస్ ఏం చేయబోతోంది?**

కర్ణాటకలో సీఎం మార్పు అంశంపై పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గతంలో కీలక వ్యాఖ్య చేశారు. సీఎం, డిప్యూటీ సీఎంలతో కాంగ్రెస్ హైకమాండ్ చర్చలు జరిపే తేదీని ముందే బహిర్గత పర్చలేమని ఆయన స్పష్టం చేశారు. అవసరమైనప్పుడు పార్టీ హైకమాండ్ నేరుగా వారిని పిలిచి మాట్లాడుతుందన్నారు. దిల్లీకి వచ్చి కలవాలని రాహుల్ గాంధీ కూడా డీకే, సిద్ధరామయ్యలకు సూచించారనే టాక్ వినిపిస్తోంది. తద్వారా సీఎం మార్పుపై చర్చలకు తాము సిద్ధమనే సంకేతాలను కాంగ్రెస్ హైకమాండ్ పంపుతోంది. సామరస్యంగా, లౌక్యంతో దీనికి ఒక పరిష్కారాన్ని కనుగొనే దిశగా అడుగులు వేస్తోంది. మరోవైపు దీనిపై డీకే శివకుమార్ పట్టు వీడటం లేదని తేటతెల్లం అవుతోంది. చెరో రెండున్నర ఏళ్లపాటు సీఎం పదవి పంపకంపై 2023లో తనకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేస్తున్నారని సంబంధిత వర్గాలు అంటున్నాయి. 2025 నవంబరు 20 నాటికే కర్ణాటకలో కాంగ్రెస్ సర్కారు రెండున్నర ఏళ్ల పాలనా కాలాన్ని పూర్తి చేసుకుంది. నాటి నుంచే సీఎం మార్పు అంశంపై రాజకీయ ప్రతిష్టంభన నెలకొంది. ఈ ఏడాది దీనిపై ఒక క్లారిటీ వచ్చే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

## ఇరాన్ వీడండి

అందుబాటులో ఉన్న ఏదైనా రవాణా మార్గం ద్వారా భారతీయ పౌరులు ఇరాన్‌ను విడిచి వెళ్లాలని సూచించారు.క్ష్మఘుస ూాశ్రీంశీ: +ఖఎఎష్ట్రఱతీ-ఖశీష్ట్రశ్రీఱ: గంభీర్‌తో కోహ్లీ మాట్లాడడా?.. డ్రెస్సింగ్ రూమ్ రహస్యాలు చెప్పిన బ్యాటింగ్ కోచ్!ఇరాన్‌లో ఉన్న అన్ని భారతీయ పౌరులు మరియుౄక్ష్మిఉలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, ఎటువంటి నిరసనలు లేదా రద్దీగా ఉండే ప్రాంతాలకు దూరంగా ఉండాలని మరియు పరిస్థితిపై తాజా పరిస్థితుల కోసం స్థానిక మీడియాను ఫాలో కావాలని భారత రాయబార కార్యాలయం తెలిపింది.. భారత పౌరులు తమ ప్రయాణ మరియు ఇమ్మిగ్రేషన్ పత్రాలన్నింటినీ -- పాస్‌పోర్ట్‌లు మరియు గుర్తింపు కార్డులు వంటివి -- ఎల్లప్పుడూ తమ వద్ద ఉంచుకోవాలని.. తక్షణమే అందుబాటులో ఉండాలని రాయబార కార్యాలయం కోరుతోంది. వారికి ఏదైనా సహాయం అవసరమైతే వెంటనే భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని కూడా వారు కోరారు.ఇక, భారత రాయబార కార్యాలయం కూడా అత్యవసర నంబర్లను జారీ చేసింది. రాయబార కార్యాలయం ప్రకారం, భారత పౌరులు ఈ క్రింది మొబైల్ నంబర్లను సంప్రదించవచ్చు: ౦989128109115, ౦989128109109, ౦989128109102, మరియు ౦98932179359 నంబర్లను సంప్రదించాలని పేర్కొంది.. కాగా, ఇటీవలి ఇరాన్‌లో విస్తృత నిరసనలు, హింస మరియు భద్రతా చర్యలు జరిగాయి, దీనివల్ల విదేశీ పౌరుల భద్రత గురించి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇరాన్‌పై సైనిక చర్య తీసుకుంటామని అమెరికా బెదిరిస్తూనే ఉన్న విషయం విదితమే.

**చట్టం తనపని**

నారాయణపేట్? జిల్లాలో నమోదైందని, ఈ రెండు కేసులకు సంబంధించి ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ జరుపుతోందని ఆయన తెలిపారు.మహిళా అధికారిణులపై దాడి ఆమోదయోగ్యం కాదు : మీడియా ద్వారా మహిళల ప్రతిష్ఠను దెబ్బతీయడాన్ని ఖండించాలని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. మహిళా అధికారిణులపై ఉద్దేశపూర్వకంగా దాడులు ఆందోళనకరమని అన్నారు. ప్రజా జీవితంలో మహిళలను అవమానించడం క్రూరత్వమేనని, మహిళా ఉద్యోగులపై వ్యక్తిగత దాడులు ఆమోదయోగ్యం కాదని చెప్పారు. వ్యక్తిత్వంపై దాడి అంటే వారి పురోగతిపై దాడి చేసినట్టే అవుతుందని, స్త్రీలను గౌరవించని సమాజం భవిష్యత్తు దెబ్బతింటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తు అంతా మహిళలదే అని సజ్జనార్ పేర్కొన్నారు. ప్రస్తుతం మీడియా ప్రతినిధులను వైద్యపరీక్షల కోసం కింగ్? కోఠిలోని ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు

-18న జిల్లాకు రేవంత్ రెడ్డి రాక

-ఏర్పాట్లను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్, సీపీ



**టి మీడియా, జనవరి 14, ఖమ్మం రూరల్ :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈనెల 18న ఖమ్మం జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డితో కలిసి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఏదులాపురం మున్సిపాలిటీ, కూసుమంచి పరిధిలో జరగనున్న శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల ప్రాంతాలను వారు సందర్శించారు.ఈ సందర్భంగా ఇన్ చార్జి కలెక్టర్ మాట్లాడుతూ.. నర్సింగ్ కళాశాల సమీపంలో హెలీప్యాడ్‌ను డీజీసీఏ ప్రమాణాల మేరకు సిద్ధం చేయాలని, అక్కడ అగ్నిమాపక వాహనాన్ని అందుబాటులో ఉంచాలని సూచించారు. సీఎం కాన్వాయ్ కోసం అత్యుత్తమ వాహనాలను ఎంపిక చేయాలని, ప్రొటోకాల్ ప్రకారం ప్రత్యేక వైద్య బృందం, 108 వాహనాన్ని వెంట ఉంచాలని స్పష్టం చేశారు. జిల్లాలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రికి వివరించేందుకు శాఖల వారీగా పవర్ పాయింట్ ప్రెజెంటేషన్లు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.ముఖ్యమంత్రి పర్యటనను పురస్కరించుకుని జిల్లాలో పటిష్టమైన భద్రతా వలయాన్ని ఏర్పాటు చేయాలని సీపీ సునీల్ దత్ పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఏ.శ్రీనివాస రెడ్డితో పాటు ఇరిగేషన్, ఆర్ అండ్ బీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# దారులన్నీ మేడారం వైపే..



## -మహాజాతరకు సర్వం సిద్ధం

**టీ మీడియా,జనవరి14, ములుగు బ్యూరో:** ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా గుర్తింపు పొందిన సమ్మక్క--సారలమ్మ మహా మేడారం జాతర ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. జాతర నిర్వహణ, ఏర్పాట్లపై సచివాలయంలో మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీఎస్ రామకృష్ణారావుతో పాటు అన్ని శాఖల కీలక అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. సమ్మక్క--సారలమ్మ తల్లుల దర్శనం కోసం దేశవ్యాప్తంగా అన్ని వర్గాల భక్తులు మేడారానికి తరలివస్తారని తెలిపారు. ఈసారి సుమారు రెండు కోట్ల మంది భక్తులు వస్తారని అంచనాతో అన్ని శాఖలు సమన్వయంతో సమావేశాలు నిర్వహిస్తూ ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు వెల్లడించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమ్మక్క--సారలమ్మ తల్లులతో ఎంతో భావోద్వేగ బంధం ఉందని మంత్రి అన్నారు. అందుకే రూ.260 కోట్లతో మేడారం అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు. ఈ నెల 18న సీఎం రేవంత్ రెడ్డి మేడారానికి వచ్చి నూతన ఆలయాన్ని ప్రారంభించనున్నారని, అదే రోజు అక్కడే క్యాబినెట్ సమావేశం కూడా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆ రోజు రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగమంతా మేడారానికి తరలివస్తుందని తెలిపారు. భక్తులకు త్వరితగతిన తల్లుల దర్శనం జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు. సంప్రదాయ భక్తులు కనీసం మూడు రోజుల పాటు మేడారంలో బస చేస్తారని, వారికి అవసరమైన వసతి, తాగునీరు, శానిటేషన్ వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు.రవాణా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీస్ శాఖ పటిష్టమైన పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. ముఖ్యంగా సామాన్య భక్తులు పెద్ద సంఖ్యలో ఆర్టీసీ బస్సుల్లో వస్తారని, ఆ రూట్లలో ఆర్టీసీ అధికారులు ప్రత్యేక నిఘా పెంచాలని ఆదేశించారు. ముందస్తు ప్రణాళికతో మేడారం జాతర ఏర్పాట్లు పూర్తయ్యాయని, మరో వెయ్యేళ్ల పాటు నిలిచేలా మేడారం ఆలయం నిర్మించామని మంత్రి సీతక్క తెలిపారు. విస్తరించిన రోడ్లు, ఆధునికంగా రూపుదిద్దుకున్న జంక్షన్లు, ఆదివాసీ చరిత్రను ప్రతిబింబించేలా చేసిన ఏర్పాట్లు జాతర ప్రత్యేకతగా నిలుస్తాయని పేర్కొన్నారు.భక్తుల సౌకర్యార్థం మేడారం జాతర మొబైల్ యాప్, అధికారిక వెబ్‌సైట్, మై మేడారం వాట్సాప్ చాట్‌బాట్ అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. జాతరకు సంబంధించిన అన్ని కీలక సమాచారం ఈ డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో లభిస్తుందని స్పష్టం చేశారు. యాప్, వెబ్‌సైట్, చాట్‌బాట్‌లలో , రూట్ మ్యాప్‌లు, టాయిలెట్ బ్లాక్‌ల లొకేషన్లు, ,మెడికల్ క్యాంపుల వివరాలు, ,ట్రాఫిక్ అప్‌డేట్స్, ,హెల్ప్‌డెస్క్ నంబర్లు, ,జాతర చరిత్ర, ఫిర్యాదు నమోదు వ్యవస్థ, మిస్సింగ్ పర్సన్ సమాచారం, తాగునీటి వసతులకు ఏర్పాట్లు చేశారు.